# విడని బంధం

—కె. ప్రఫుల్లారాణి

అది పెద్ద భవంతి చూసినవాళ్ళు దాని అందం మెచ్చుకోకుండా వుండలేరు. చక్కని గార్డెన్, ఎత్తైన ప్రహరీ గోడలు. చూడటానికి ముచ్చటగా ఉంటుంది. ఇంతెందుకు ఒక్కమాటలో చెప్పాలంటే రూపాయలనే ఇటుకలుగా చేసి కట్టారా అనిపిస్తుంది. దాని పేరు లక్ష్మీ నిలయం.

సోఫాలో కూర్చుని డైలీ పేపరు చదువుతున్నాడు వెంకట్రామయ్య గారు. నిండైన విగ్రహం. చూడగానే నమస్కరించాలనిపిస్తుంది మెట్లమీదనుండి దిగుతున్న కొడుకును చూసి, ఆయన చిరునవ్వు నవ్వారు.

"డాడీ"

"ఏం బాబూ"?

"నాకు 100 రూపాయలు కావాలి."

అన్న కొడుకునిచూసి ఏమీ మాట్లాడక పర్సు తీసి రు. 200 ఇవ్వబోయారు. కాని రు. 100 లు తీసుకొని "ఇది చాలు డాడీ" అన్న కొడుకునుచూసి సంతృప్తిగా తలాడించారు.

కారు తెచ్చి నిలబడిన డ్రైవరుతో. "నేనీరోజు కాలేజీకి కారు డ్రైవ్ చేసికెళతాను. నువ్వు అక్కరలేదు." అని కారు స్టార్ట్ చేసి బయలుదేరాడు. కొంతదూరం వెళ్ళగానే, "హలో నవీన్", అని వినిపించగానే కారు ఆపాడు తన క్లాస్‌మేట్ వేణూను చూడగానే.

"ఈ రోజు నేనే లేట్ అనుకుంటే నువ్వు కూడా లేటు ఏమిటి?"

"ఏం లేదు."

"ఆఁ అన్నట్లు మరిచాను. మా ఇంటి ముందు మేడ ఉంది చూశావా?"

"ఉంది. అయితే?"

"అది ఒక పెద్దవ్యాపారస్తుడుకొన్నాడు."

"దానికీ నీ ఆలస్యానికీ సంబంధం ఏమిటి?"

"నేను కాలేజీకి వద్దామని బయటకు వచ్చేటప్పటికి మేడముందు ఆగిన కారులోంచి దిగుతున్న అప్సరసను చూసేసరికి గంట వరకు తేరుకోలేదంటే నమ్ము."

"ఏం అంత అందంగా వున్నదా?"

"అందంగా వున్నదా ఏమిటి బ్రదర్? అందాల పోటీకి పంపిస్తే ఫస్ట్‌ప్రైజ్ కొట్టవచ్చు"

"అదీగాక నీబోటి వాళ్ళకు అందుబాటులో ఉన్నది" అన్నాడు వేణు.

"ఏం? నీకు మాత్రం లేదా?" అన్న నవీన్ మాటలకు -

"లేదురా! నాకు అటువంటి కోరికలేదు. లేనిపోని ఆశలు, కోర్కెలు పెట్టుకొని అవి తీరక బాధపడే దానికంటే వాటి జోలికి పోకుంటే పోతుంది. ఏమంటావ్?"

"అవును వేణూ నీలాంటివారు వుండటం చాలా అరుదు"

ఇంతలో కాలేజీ రావటంతో సంభాషణ ముగించి కారు పార్కుచేసి నడుస్తున్నారు. ఆవరణలోకి రాగానే ఫస్ట్‌బెల్ అయినది. ఎప్పుడూ లేటుగా వెళ్ళని నవీన్, వేణులు ఆ పేరు పోగొట్టుకోవటం ఇష్టం లేక గబగబా నడుస్తున్నారు. నవీన్ ఎదురుగా వస్తున్న మనిషిని చూడక ఢీ కొట్టాడు. తలఎత్తి చూసేసరికి ఒక అందాలు చిమ్మే అమ్మాయి కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి. "సారీ" అంటూ ఆ అమ్మాయి చేతిలో నుండి పడిపోయిన బుక్స్ తీసిద్దామని నవీన్ వంగాడు అప్పుడు ఆమెకూడా బుక్స్‌కోసం వంగింది. ఇద్దరి తలలూ తగిలాయి. "క్షమించండి" అంటూనవీన్ వడివడిగా నడిచి క్లాస్‌కు వెళ్ళాడు. ఇదంతా చూస్తున్న వేణుతో. నవీన్, ఈ అమ్మాయేరా ఇందాక నేను చెప్పిన అమ్మాయి" అని చెప్పాడు.

కాలేజీ వదలినాక వేణు, నవీన్‌లు కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు. వారికి ముందరగా వెళ్తున్న లేడీస్ మాటలలో నవీన్ పేరు రావటంతో ఆ మాటలు ఆలకించాడు నవీన్.

"సునీలా? నిన్ను నవీన్ నిజంగా గీ కొట్టాలనే కొట్టాడంటావా?"

"కొట్టాడా? -అంటా వేంటే? అతని పేరు ఏమిటో నాకైతే తెలియదు గాని అతడు నిజంగానే కొట్టాడనుకొంటున్నాను."

"అతడు అలాంటివాడు కాదు మరి."

ఆ ప్రక్కనే ఉన్న పద్మ, "అలాఅంటావేమిటే? బ్రహ్మకైన పుట్టు రిమ్మ తెగులు అన్నారు. ఏం నవీన్ గొప్పా"?

ఇది అంతా వింటున్న నవీన్ ముఖం అరుణకాంతిని దాల్చింది. వేణుతో ఒక్క మాట కూడా మాట్లాడకుండా వచ్చి కారులో

(మిగతా 25 వ పేజీలో)

వివాహమనేది జీవితంలో మరపురాని మధుర క్షణాలు, అవి కలకాలం మనసులో చెరగని ముద్రలు వేసుకుంటాయి.

★



వివాహ సమయంలో ముఖ్యంగా అందరినీ ఆకర్షించే అందమైన వస్త్రాలు అందరికీ అన్ని సమయాలలో పనికి వచ్చు పట్టుచీరెలు, సూటింగులుమీ అందాన్ని మరింత శోభాయమానంగా ఇనుమడింపజేసే సరికొత్త డిజైనుల వస్త్రాలు సప్లైచేయుటలో నగరంలో ప్రసిద్ధిగాంచిన వస్త్రాలయం.

ఫోను : 76537





ASHOK STORES,
Besent Road,
VIJAYAWADA - 2.

# వీడని బంధం

(15 వ పేజీ తరువాయి)

కూర్చున్నాడు. వేణు కూడా వచ్చి ప్రక్కన కూర్చున్నాడు

"ఛీ ! ఏం మనుష్యులు ? ప్రతి చిన్న విషయానికీ పెడర్థాలు. అసలు నిజంగానే ఏదైనా చేస్తే అప్పుడు గానీ తెలియదు."

నవీన్ నోటి నుండి వచ్చిన మాటలు విని వేణు చకితుడయ్యాడు.

* * *

మర్నాడు నవీన్ కారులో కాలేజీకి బయలుదేరాడు. మధ్య దారిలో ఆగిపోయిన సునీల కారును చూసి కారు ఆపాడు. తను ఆడబోయే నాటకానికి నాందీ వచనం పలికే సమయము ఆసన్నమైన దనుకొని సునీల దగ్గరకు వచ్చి, "ఏమన్నా సహాయం చేయ మంటారా ?" అనిఅడిగాడు. కళ్ళెత్తిచూసిన సునీల కాలేజీకి వెళ్ళే టైం అయిందని తలచి తల ఊపింది. నవీన్ కారును పరీక్షించి అసలు పనికిరాని దానిగా చేసి, "ఇది ఇప్పుడు బాగవదు. కాలేజీకి టైం అయింది. నా కారులో రండి." అని పిలిచాడు. ఇహ తప్పదని నవీన్ కారులో కూర్చుంది సునీల. కారు స్టార్టు చేశాడు లోలోపల నవ్వుకుంటూ నవీన్.

"మీరు చాలా బావుంటారు." అన్నాడు నవీన్ వచ్చే నవ్వును పెదవుల మధ్య బిగబెట్టి; "ఇంకా చెప్పాలంటే రోజూ నా కలలోకి వస్తున్నారంటే నమ్మండి. అంత అందం మీది."

కోపంతో ముక్కుపుటాలు అదిరి పోతున్నాయి సునీలకి తాను ఇప్పుడేమన్నా అన్నదంటే మొదటికే మోసంవస్తుందని కోపాన్ని దిగమ్రింగుకుని కూర్చుంది.

ఇంకా కాలేజీబెల్ కొట్టలేదు. విద్యార్థులు కబుర్లు చెప్పుకుంటూ ఆవరణలోనిలబడ్డారు. కారులో నుండి దిగుతున్న నవీన్, సునీలలను చూసి అందరూ ఆశ్చర్యపోయారు నవీన్ నవ్వుతూ "టా టా !" చెప్పాడు సునీలకి. అసలే కోపంగా వున్న సునీల డోర్ గట్టిగా వేసి విసవిసా నడిచి వెళ్ళిపోయింది.

నవీన్ భుజముమీద పడ్డ చేయిని చూచి వెనుకకు తిరిగి, వేణుని చూసి కంగారు పడ్డాడు వేణు నవ్వుతూ. "ఏంరా అలా కంగారు పడతావ్ ," అన్నాడు.

"సారీ వేణూ, నువ్వు దారిలో కన్పించ లేదు అందుకు వచ్చేశాను."

"నవీన్ ! నువ్వు ముందరే వచ్చేస్తే నేనెక్కడ కనపడతాను ? సునీల కనపడుతుంది కాని !" అని నవ్వాడు వేణు. నవీన్, వేణు ముందర పట్టుబడిపోయిన దొంగలా అయ్యాడు.

వేణు. "పద క్లాసుకు వెళదాం." అని దారి తీశాడు.

నవీన్‌కి వన్ అవర్ ఖాళీ ఉండటం చేత కాంటీన్‌కి వెళ్ళటానికి బయటకు వచ్చేశాడు. అప్పుడే బుక్సుకు లైబ్రరీకి బయలుదేరిన సునీలను చూసి

"నిలువవే వాలు కనులదానా .. ..."

అని పాడుతూ వెంట బడసాగాడు అట్లా వెంట బడుతూన్న నవీన్‌ను చూసి

"యూ బ్రూట్ !"

అని గబగబా వెళ్ళిపోతున్న సునీల నుచూసి హాయిగా నవ్వుకొన్నాడు నవీన్.

ధుమధుమ లాడుతూ ఇంటికి వచ్చిన సునీలను చూసి, తల్లి "ఏమ్మా, సునీలా, అలా ఉన్నావేం ?" అని అడిగింది.

"ఆఁ ఏం లేదు. ఈ రోజు కొంచెం తలనెప్పిగా ఉంది వేడి వేడి కాఫీ పైకి పంపించు". అని మెట్లు ఎక్కబోతున్న కూతుర్ని చూసి. "కాఫీ పంపిస్తా కానీ కొంచెంసేపు పడుకో తలనెప్పి తగ్గిపోతుంది." అంటూ వంటింట్లోకి దారి తీశారు లక్ష్మమ్మగారు.

సునీల పైకెళ్ళి పడుకుందే కాని ఆమె మనసంతా కోపంతో ఉడికి పోతోంది.

"నవీన్ రోజూ తనను అల్లరి పెడుతున్నాడు కాలేజీలో అందరిముందూ తనకెంత షేమ్ ? ఎలాగైనా సరే తన జోలికి రాకుండా అతనికి బుద్ధి చెప్పాలి" అని అనుకుంది సునీల.

*

మర్నాడు కారును తండ్రి తీసికెళ్ళటం వలన రిక్షా ఎక్కి కాలేజీకి వెళ్ళవచ్చునని బయలుదేరింది. కాని ఒక్క రిక్షా కూడ లేకపోవటంతో నడిచే బయలుదేరింది. కాని నడక అలవాటు లేకపోవటంతో తడబడుతు నెమ్మదిగా నడుస్తున్న సునీలనుచూసి

"తడబడు నడకలు నడిచినపుడు
తపసు చేసినది ఇందులకా?"

అన్న నవీన్ కంఠము విని ఇంకా తడబడిపోయిన సునీల కాళ్ళకు చీర అడ్డంపడి పడబోయింది. పడబోయిన సునీలను క్రిందపడకుండా పట్టుకొన్న నవీన్, "సుకుమారులు క్రింద నడవకూడదు పోనీ కాలేజీ వరకు ఎత్తుకొని వెళ్ళి దించనా ?" అని కొంటెగా అన్నాడు. అతని మాటలకు కోపంతో సునీల ముఖము జేవురించినది.

ఆ రోజంతా సునీల అన్యమనస్కురాలుగానే వున్నది. ఎట్లా అయినా సరే నవీన్‌కి బుద్ధి చెప్పాలని నిశ్చయించి, ఇంటి కెళ్ళి తలుపులు బిడాయించి, ఒక ఉత్తరం వ్రాయటం మొదలు పెట్టింది.

"డియర్ నవీన్ !

నేను నిన్ను ప్రేమిస్తున్నాను. పెళ్ళి కూడా చేసికొందా మనుకొంటున్నాను. నీవు కూడా నన్ను ప్రేమిస్తావని తలుస్తాను అన్ని విషయాలు మాట్లాడుకుందాము. పార్కుకు వస్తావు కదూ !

ఇట్లు,
నీ సునీల"

లెటర్ వ్రాసి, పద్మకు దానిని చూపించి, తాను చేయబోయే పనిని పద్మకు చెప్పింది. "అదికాదే సునీ ! ఎలాగయినా నవీన్ నిన్ను ప్రేమిస్తున్నాడు కదా ! పెళ్ళి చేసుకుంటే ఏం? " అంది పద్మ.

"నీకు తెలియదే పద్మా ! ఇలాంటి వాళ్ళను నమ్మకూడదు ఇప్పుడు నవీన్ చూడు. ఏం పెళ్ళి చేసుకోవాలనుకుంటే డైరెక్టుగా నన్నే అడుగవచ్చుగా ? కాలేజీలో అల్లరి పెట్టాలనేగా ఈ అల్లరి పనులు ? ఆ నవీన్‌కు అందం, ఐశ్వర్యం పెరిగినంతగా మనస్సుపెరగలేదు. అల్లాంటివాళ్ళని పెళ్ళాడి సంసారంచెయ్యటం కంటె పెళ్ళి చేసుకోకుండా ఉండటమే బెస్ట్."

అని లెటర్‌ని పోస్టు చేసింది సునీల.

మర్నాడు సాయంత్రం పార్కుకు పావు గంట ముందుగా వెళ్ళి కూర్చున్న సునీల దూరంగా వస్తున్న నవీన్‌ను చూసి ధైర్యం తెచ్చుకుంది.

"హలో సునీ !"

అన్న నవీన్ మాటలకు తల పైకెత్తి కోపంగా.

"మీరు కొంచెం వళ్ళు జాగ్రత్తగా

## చైతన్య గీతం

—యస్వీ. స్వరాజ్యం

కొమ్మమీది కోకిలమ్మ
కమ్మని కంఠమునెత్తెను !
నవజీవన యానానికి
నాందీగీతము పాడెను !

జగతి నాల్గుచెఱగులలో
చైతన్యము చిందులిడెను !
తెలుగువారి ఎడదలలో
తీయతేనియలు చిందెను !

పాతదనము పుడమివిడచి
పలాయనము సాగించెను !
ప్రకృతి హృదయ ముప్పొంగగ
మలయ మారుతము వీచెను !

గుండె గుండెలో మమతలు
గువ్వపిట్టలై కూసెను !
"ఆనందం" అతిశయించి
అవనిలోన నర్తించెను ! !

ఉంచుకొని మాట్లాడటం మంచిది. కాలేజీలో ఆడపిల్లలను ఏడిపించటం మీ లాంటి వారి నీచ బుద్ధిని బయట పెట్టుకుంటున్నారు. ఛీ! మీరంటే నాకు చెప్ప లేనంత అసహ్యం మీకు నేను లొంగటం అసంభవం. కాబట్టి ఇహనుంచి అయినా జాగ్రత్తగా ఉండండి" అని చరచరా వెళ్తున్న సునీల రెక్క పట్టుకొని.

"అయితే ఈ ఉత్తరానికి జవాబేమిటి?" అని సునీల వ్రాసిన లెటర్ చూపించాడు నవీన్ అది చూచి సునీల వ్యంగ్యంగానవ్వి "అది మిమ్మల్ని ఇక్కడకు రప్పించటానికే కాని, మిమ్మల్ని పలచి వరించటానికికాదు". అని విసురుగా నవీన్ చేయి త్రోసివేసి వెళ్ళిన సునీలను చూస్తూనిలబడి పోయాడు నవీన్ ఏదో ఆలోచిస్తూ. కొంతసేపలా నిలబడిన తరువాత మెల్లిగా ఇంటికి నడక సాగించాడు.

* * *

"డాడీ?"

అప్పుడె భోజనం చేసి పడుకోబోతున్న వెంకట్రామయ్యగారు, "ఏం బాబు?". అన్నారు.

"నేను కాలేజీలో సునీల అనే అమ్మాయిని..."

చెప్పటానికి తటపటాయిస్తున్న నవీన్‌ను చూచి, "ఏం బాబు నేనెప్పుడైనా నీ మాట కాదన్నానా? నాకు తెలుసు బాబూ నీవెలాంటి వాడివో! అందుకే నేను నీ అభిప్రాయాలను గౌరవిస్తాను నీ కిష్టమైన అమ్మాయినే చేసుకుందువుగాని ఏ కులమైనా ఎలాంటి పేద పిల్లయినా సరే నీ మనసుకు నచ్చి లేచాలు."

"డాడీ!" తండ్రి మొక్క నుంచి మనసును చూచి నవీన్ తండ్రిని కౌగలించుకొన్నాడు.

"బాబూ! చిన్నప్పటినుండి తల్లి లేనిలోటు తెలియకుండా నిన్ను గారాబంగా పెంచినందుకు నువ్వు మంచి బుద్ధిమంతుడైనావు. నాకు అంతేచాలు బాబూ! తండ్రికి కొడుకు పుట్టగానే సంతోషము కలుగదు ఆ కొడుకు గొప్పవాడై ప్రజలందరిచేత గౌరవించబడు తున్నపుడే తనకు మంచి కొడుకు కలిగాడు అనుకుంటాడు బాబూ ఏ తండ్రి అయినా! సరే ఇంతకీ నీవు చెప్పవలసిన విషయం చెప్పనేలేదు" అన్నారు వెంకట్రామయ్య గారు కన్నీరు పెట్టుకొంటూ.

"డాడీ! ఆయన పేరు శాంతారాంగారు. ఆయనకు ఒక్కతే కూతురు. చాలా బావుంటుంది. వాళ్ళకు మన అంత ఆస్తి లేక పోయినా వాళ్ళూ ఆస్తిమంతులే!"

"అయితే బాబూ! శాంతారాం గారంటే బట్టల వ్యాపారస్థుడు కదూ!"

"అవును డాడీ!"

"అలాగైతే వాళ్ళు ఈ మధ్యనే వచ్చారు కదూ?"

"అవును డాడీ!"

"ఒక నెల క్రిందటే క్లబ్బులో మెంబరయ్యాడు ఆయన. ఈ మధ్యే కొంచెం స్నేహం కూడా కలిసింది మాకు. నేను మాట్లాడతాలే ఆయనతో. నువ్వెళ్ళి పడుకో బాబూ!" అనగానే. "సరే డాడీ!" అంటూ తన రూమ్‌లోనికి వెళ్ళిపోయాడు నవీన్.

* * *

నమస్తే వెంకట్రామయ్యగారూ!"

"ఓ .. నమస్తే! శాంతారాంగారా? రండి రండి"

"అయితే మనవాళ్ళందరూ వచ్చారా?"

"ఆఁ...,మీ కోసం ఎదురుచూస్తున్నారు."

"అయితే పదండి."

అంటూ అందరూ పేక ఆడటం మొదలు పెట్టారు ఆట అయిన తర్వాత,

"శాంతారాం గారండీ! మీతో ఒక్క మాట మాట్లాడాలి. మా యింటికి వస్తారా?"

వస్తారా ఏమిటండీ! రమ్మంటే తప్పకుండా వస్తాను పదండి."

అని బయలుదేరాడు.

ఇంటికి రాగానే కాఫీ తీసికుని.

"అయితే శాంతారాం గారూ! మీ కొక అమ్మాయి ఉందని విన్నాను"

"అవునండీ!"

"మరి మీ అమ్మాయికి సంబంధాలు చూస్తున్నారా."

"ఆఁ చూస్తున్నాను. కానీ నాకు, మా అమ్మాయికీ ఏవీ నచ్చలేదు."

"మీ అమ్మాయికి ఎందుకు నచ్చుతాయి మా అబ్బాయి, మీ అమ్మాయి పెళ్ళి చేసుకోవాలనుకుంటే."

"వెంకట్రామయ్య గారూ! మాకు అంత అదృష్టమా?"

"మన ఇద్దరిదీ అదృష్టమే శాంతారాం గారూ! ఫ్రెండ్సు మీ వియ్యంకులుగా మారబోతున్నాము"

"అయితే ఒకసారి అమ్మాయిని అడుగుతాను."

"ఇంకా అడిగేదేమిటి? మీ అమ్మాయి మా బాబుకు వ్రాసిన లెటర్ చూపిస్తానుండండి"

అంటూ సునీల నవీన్‌కు వ్రాసిన లెటర్‌ను చూపించాడు.

"ఇంకేం! అయితే ఖాయం అనుకొన్నారిద్దరూ."

* * *

శాంతారాం గారు ఇంటికి తిరిగి వచ్చి జరిగిన సంగతి సంతోషంతో భార్యకు చెప్పాడు. భార్య కూడా ఆమోదించింది. అప్పుడే కాఫీకి రాబోతున్న సునీలకు ఈ మాటలు వినబడగానే గుండె ఆగినంత పనయింది. తను అనుకున్న దేమిటి? జరుగుతున్న దేమిటి? లెటర్ వ్రాసి అతనికి బుద్ధి చెప్పబోయి తనే బురదలో కూరుకుపోయింది. ఛీ! ఎంత మోసం చేశాడు

# నవ్వులు - పువ్వులు

"చూడండి మన పక్కింటి వెంకట్రావ్‌కి ఎంత మంచి సూటు వుందో" అంది సుబ్బారావు భార్య అసూయగా.

వెంటనే వెళ్ళి మంచి సూటు కొనుక్కొని వచ్చాడు సుబ్బారావు.

"మరి వాళ్ళింట్లో రేడియో ఎంతబావుందో" అంది.

వెంటనే వెళ్ళి ఒక రేడియో కొనుక్కొని వచ్చాడు.

"పాపం వెంకట్రావు పెళ్ళాం అప్పుడే వితంతువై పోయింది! సుబ్బారావు వెంటనే వెళ్ళి ధామ్మని చచ్చాడు.

*

"నువ్వు చాలా పొట్టిగా వున్నావ్" అంది వో రోజు కృష్ణమూర్తి ప్రియురాలు. సరేలెమ్మని పొడుగు ఎదగడం మొదలు పెట్టాడు. బాగా పొడుగు ఎదిగాడు బాగా పొడుగు ఎదిగాక నిన్ను చేసుకోవటంలేదు, నీలా గెడకర్రలా వున్నవాడ్ని ఎవరు పెళ్లాడుతారు?" అంది.

— వసంత

నవీన్, ఆ లెటర్ చూపి నన్ను లోబరుచుకోవాలని చూస్తున్నాడు ఇటువంటివాళ్ళు ఎంత కైనా తగుదురు అనుకున్న సునీల పోనీ తనకు ఇష్టంలేదని చెప్తే? అమ్మో ఇంకేమయినా ఉందా? తండ్రి తాను వ్రాసిన ఉత్తరం కూడా చూసి వచ్చాడు అనుకున్న సునీలలో నవీన్ అంటే చెప్పరాని అసహ్యం పేరుకు పోయింది.

అందరి ఇష్టప్రకారం సునీలా నవీన్‌ల వివాహము జరిగి పోయింది. నవీన్ ఎంతో ఉత్సాహంగా వున్నాడు. సునీల మాత్రం నవీన్‌మీద కక్ష పేరుకుండటంచేత ఒక యంత్రంలా తయారయి తిరగసాగింది.

"సునీ!" అన్న నవీన్ పిలుపుకు తిరిగి చూసిన సునీల కోప వీక్షణాలను చూసి, "ఏం సునీ! అంత కోపంగా వున్నావు?"

అన్న నవీన్ మాటలకు అసలే చిరాకుగా వుండటం వలన, "అవును, కోపంగానేవుంది మీమీద. అంతేకాదు, మీరంటే నాకు ఏహ్యభావంకూడా వుంది. మీతో పెళ్ళి అయినంత మాత్రాన మీతో సంసారంచేస్తాననుకోకండి" అంటూ బయటకు వచ్చేసిన సునీల కిటికీ దగ్గర నిలబడి కుళ్ళి కుళ్ళి ఏడ్చింది.

"డాడీ!"

"ఏం బాబూ?"

"నాకు సి. ఐ. డి. ట్రైనింగ్‌కు రమ్మని

ఆర్డర్సు వచ్చాయి. ఈరోజే ప్రయాణం."

"చాలా మంచిది బాబూ! అమ్మాయి ఇక్కడే ఉంటుందా?"

"అవును డాడీ! ఎంత ఆరు నెలలేగా ట్రైనింగ్?"

"సరే నీ ఇష్టం."

"సునీ! మరి నే వెళ్ళిరానా?"

సునీల యథాలాపంగా, "ఊఁ" అంది.

నవీన్ ట్రైనింగ్‌కు వెళ్ళిపోయాడు.

* * *

"అమ్మగారూ?"

"ఏమిటి రంగయ్యా?"

"మీకు టెలిగ్రాం వచ్చింది.

"ఎక్కడ నుండి?"

అంటూ టెలిగ్రాం తీసుకొని చూసింది. అది నవీన్ దగ్గరనుండి వచ్చింది. రెండు రోజులలో వస్తున్నట్లు దానిలో ఉంది.

సునీల మనసు మనసులో లేదు ఏం చెయ్యాలి? నవీన్ వస్తున్నారు. తను, నవీన్‌తో ఉండటం అసంభవం అనుకొని ఒక నిశ్చయానికి వచ్చింది.

నవీన్ వచ్చాడు. సునీలకు చాల వస్తువులు, నగలు, చీరలు తెచ్చాడు. సునీలను పలకరించినా మాట్లాడ లేదు.

బడలికగా ఉండటం చేత నవీన్ త్వరగా నిద్రపోయాడు. అప్పుడు టైము 11 గంట లయింది. సునీల నెమ్మదిగా లేచి. తనతో ఉండటం ఇష్టంలేదనీ, తను ఎక్కడైనా ఉద్యోగం చేసికొని బ్రతకగలననీ, తనను వెతికించ వద్దనీ నవీన్ పేర లెటర్ వ్రాసి సూట్‌కేస్‌ను తీసికొని బయటకు వచ్చింది.

మెట్లు దిగి, తలుపు తీసి, వరండాలోకి వచ్చిన సునీలను చూసి, అక్కడ వున్న ఆల్సేషియన్ ఎవరో దొంగఅనుకొని మీదకు ఉరకబోతుండగా సునీల భయపడి వెనక్కు తిరగగానే రెండు బలిష్టమైన చేతులు తనను చుట్టుకోవటం గమనించి కెవ్వున కేకవెయ్యబోగా...

"ష్! అరవకు. డాడీ లేస్తారు." అన్న నవీన్ మాటలకు తెల్లబోయింది. నవీన్, సునీలను నడిపించుకొని లోపలకు తీసుకొని రాగా స్పృహలేని దానిలాగా అతని వెంట నడిచింది.

"సునీ! ఎందుకు నా నుండి దూరం కావటానికి ప్రయత్నించావు?" అన్న నవీన్ మాటలకు వెక్కి వెక్కి ఏడుస్తూ తనకు మొదటినుండీ ఎలా నవీన్ అంటే అసహ్యము కల్గిందీ వెక్కిళ్ళ మధ్య చెప్పింది.

నవీన్ పక పకా నవ్వుతూ.

"అసలు నేను నిన్ను మొదటే అడిగి సౌమ్యంగానే పెళ్ళి చేసుకుందా మనుకున్నాను కానీ ఆ రోజు నువ్వు మీ పద్మతో అన్న మాటలు వినటంతో నిన్ను ఏడిపించాలని బుద్ధి పుట్టింది, నువ్వు కోపంతో అన్న మాటలు చూసి నిన్ను ఇంకా ఏడిపించాలని బుద్ధి పుట్టింది. నీ లెటర్‌ను పెదవాళ్ళకు చూపించి, నిన్ను మోసంతో పెళ్ళి చేసుకోవట మన్నది శుద్ధ అబద్ధం. నేను లెటర్ జేబులో పెట్టుకున్నాను, తరవాత చూస్తే జేబులో లెటర్ లేదు. అది ఎక్కడ పడిందో తెలీక అంతా వెతికాను. కానీ చివరకు ఆరోజు మీ నాన్నగారికి చూపించావని నాకు డాడీ ఇచ్చేవరకు తెలీదు. దీనికోసం ఇంత బాధ పడాలా? అప్పుడే అది అడిగితే నేనే చెప్పేవాడినిగా?"

అన్న నవీన్ మాటలకు,

"నవీన్!" అంటూ అతని పాదాలని చుట్టేసింది.

"సునీ!" అంటూ నవీన్ ఆమెను దగ్గరకు తీసికున్నాడు.

## బసవన్న



—పి. నాగేశ్వరరావు, ఈమని.